ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22-10.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో వివిధ అంశాలపై లడఖ్ నాయకులతో చర్చలు జరిపింది.

2. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలువురు NDA, కాంగ్రెస్ నాయకులు ఈరోజు ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు.

3. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరి, ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ గౌరవ హోదా లభించింది.

**REV EVE. LADAKH TALKS**

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో వివిధ అంశాలపై లడఖ్ నాయకులతో చర్చలు జరిపింది. గత నెలలో కేంద్రపాలిత ప్రాంతంలో జరిగిన హింస తర్వాత కీలక అంశాలపై ఇది మొదటి అధికారిక సమావేశం. సమావేశం తర్వాత కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ సభ్యుడు సజ్జాద్ హుస్సేన్ కార్గిలి మాట్లాడుతూ ... లడఖ్‌లో ప్రజాస్వామ్యం అనేది తమ డిమాండ్ అని, దీనికి పరిష్కారం రాష్ట్ర హోదా కల్పించడడమే నని అన్నారు. ఈ సమస్యను ఒకటి లేదా రెండు సమావేశాలలో పరిష్కరించలేమని , ప్రక్రియ కొనసాగుతోందని

ఆయన చెప్పారు.

**NSD**

**BIHAR CAMPAIGNING**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా , పలువురు NDA నాయకులు ఈరోజు ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. జనతాదళ్ (యునైటెడ్) జాతీయ అధ్యక్షుడు , ముఖ్యమంత్రి నితీష్ కుమార్ - గోపాల్‌గంజ్, సివాన్ జిల్లాల్లోని కటేయా , రఘునాథ్‌పూర్, బర్హరియాలో బహిరంగ సభలలో ప్రసంగించారు. NDA తిరిగి అధికారంలోకి వస్తే, బీహార్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చాలనే కల నెరవేరుతుందని అన్నారు. BJP రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ జైస్వాల్ కూడా సభలో ప్రసంగించారు. BJP సీనియర్ నాయకుడు , ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి , గయాజీలో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ ... కేంద్రం, రాష్ట్రం రెండింటిలోనూ NDA డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం వల్ల బీహార్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు , కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఖగారియాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఇలా ఉండగా, బిజెపి నాయకులు ప్రజలకు ఏమి చేశారో వివరించాలని కాంగ్రెస్ బీహార్ ఇన్‌చార్జ్ కృష్ణ అల్లవారు అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులు, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ ... ఎన్డీఏ పూర్తిగా ఐక్యంగా ఉందని అన్నారు.

**NSD**

**CIL, IIT MADRAS – MoU**

కోల్ ఇండియా లిమిటెడ్ ( CIL) ఈరోజు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ తో సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎనర్జీని స్థాపించడానికి ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. రెండు సంస్థల సీనియర్ అధికారుల సమక్షంలో CIL డైరెక్టర్ అచ్యుత్ ఘటక్ - IIT మద్రాస్ డైరెక్టర్ V. కామకోటి ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. తక్కువ కార్బన్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం , బొగ్గు గనులను తిరిగి ఉపయోగించడం , క్లీన్ ఎనర్జీ పరివర్తనకు మద్దతుగా వినూత్న పరిష్కారాలను సృష్టించడం వంటి లక్ష్యాలతో , స్థిరమైన

ఇంధన అత్యాధునిక పరిశోధన , అభివృద్ధిపై కేంద్రం దృష్టి సారిస్తుందని బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**MIB-SPECIAL CAMPAIGN ACHIEVEMENTS**

కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రచారం 5.0 కింద సమాచార , ప్రసార మంత్రిత్వ శాఖ 493 బహిరంగ ప్రచారాలను నిర్వహించింది. 973 ప్రదేశాలు , 104 వాహనాలను శుభ్రం చేసింది. ఈ ప్రచారం కింద 1.43 లక్షల కిలోల చెత్తను పారవేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో ప్రభుత్వానికి 34 లక్షల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది . ప్రచారంలో భాగంగా మొత్తం 3 వందలకు పైగా ప్రజా ఫిర్యాదులను కూడా పరిష్కరించారు.

**NSD**

**GOYAL- VISIT TO GERMANY**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ రేపటి నుండి జర్మనీలో పర్యటిస్తారు. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి జర్మనీతో భారత్ భాగస్వామ్యం పెంచడంలో ఈ పర్యటన ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. జర్మన్ ఆర్థిక వ్యవహారాలు , ఇంధన శాఖ మంత్రి కేథరీనా రీచేతో గోయల్ ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తారు. అలాగే, ప్రముఖ జర్మన్ కంపెనీల CEO లతో ముఖాముఖి సమావేశాలు జరు పుతారని మంత్రిత్వ శాఖ తెలిపింది. లక్సెంబర్గ్ ఉప ప్రధానమంత్రి జేవియర్ బెట్టెల్ తో గోయల్ ద్వైపాక్షిక సమావేశం కూడా నిర్వహిస్తారు.

**NSD**

**PRESIDENT SABARIMALA DARSAN**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు కేరళలోని శబరిమల ఆలయంలో పూజలు చేశారు. నాలుగు రోజుల కేరళ పర్యటనలో ఉన్న రాష్ట్రపతి తిరువనంతపురం నుండి పతనంతిట్టకు చేరుకుని రోడ్డు మార్గంలో పంపాకు వెళ్లారు. మంత్రి V N వాసవన్, ఇతర ఉన్నతాధికారులు రాష్ట్రపతికి స్వాగతం పలికారు. ద్రౌపది ముర్ము ఈరోజు పంప గణపతి ఆలయానికి చేరుకుని, ఇరుముడిని

కట్టుకుని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్నారు.

**NSD**

**IMD**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తమిళనాడు , పుదుచ్చేరి, ఉత్తర ఆంధ్రప్రదేశ్ల లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది. చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివే శారు. వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త RK జెనామణి ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... జెనామణి

**NSD**

**PUDUCHERRY RAIN FLOODS**

ఈశాన్య రుతుపవనాల కారణంగా గత రెండు రోజులుగా వర్షాలు పుదుచ్చేరిని ముంచెత్తడంతో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి . సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. నగరంలోని కొన్ని ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని నివాసితుల ఇళ్లలోకి వర్షపు నీరు చేరి రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి . ముఖ్యమంత్రి ఎన్. రంగసామి పరిస్థితిని అంచనా వేయడానికి వర్ష ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.

NSD

**NEERAJ PROMOTION**

రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ గౌరవ హోదా లభించింది. ఈరోజు న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆర్మీ చీఫ్ -జనరల్ ఉపేంద్ర ద్వివేది సమక్షంలో ఆయన ఈ హోదాను అందుకున్నారు. కాగా, నీరజ్ చోప్రా 2016 ఆగస్టులో నయాబ్ సుబేదార్ హోదాలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా భారత సైన్యంలో చేరారు. రెండేళ్ల తర్వాత ఆయనకు అర్జున అవార్డు లభించింది , ఆపై 2021లో క్రీడా రంగంలో ఆయన చేసిన కృషికి ఖేల్ రత్న అవార్డును అందుకున్నారు. 2020లో టోక్యోలో బంగారు పతకం సాధించిన తర్వాత , 2022లో భారత సైన్యం నుంచి అత్యున్నత పరమ విశిష్ట సేవా

పతకం లభించింది. ఆయన 2022లో సుబేదార్ మేజర్ హోదాకు పదోన్నతి పొంది , దేశంలో నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మశ్రీని కూడా అందుకున్నారు.

**NSD**

**CABINET:**

తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి సమావేశం రేపు సచివాలయంలో జరుగుతుంది. చర్చనీయాంశాలను ఆంగ్లం, తెలుగు భాషల్లో సాధారణ పరిపాలన శాఖకు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వివిధ శాఖల అధికారులను కోరారు. మంత్రి మండలి సమావేశం దృష్ట్యా సీనియర్ అధికారులు అందుబాటులో ఉండాలని కూడా ఆదేశించారు.

**PN**

**SANJIO EP-I 22.10.2025**

**REV EVE. LADAKH TALKS**

The Union Home Ministry's High Powered Committee today held talks with leaders of Ladakh over various issues in New Delhi. This was the first formal dialogue on key issues since violence in the union territory last month. A dialogue mechanism has been established **with Apex Body Leh and Kargil Democratic Alliance through** the Home Ministry's High Powered Committee on Ladakh.

Speaking to media after the meeting, Member of Kargil Democratic Alliance Sajjad Hussain Kargili said, their demand for the past six years has been democracy in Ladakh and a solution for this is statehood. He said, this issue can not be resolved in one or two meetings and the process is ongoing.

**https://x.com/ANI/status/1980921682543145089**

**<><>ANUPAM/1659**

**SANJIO::SUSHMAA EP-I 22.10.2025**

**BIHAR CAMPAIGNING**

As part of the Bihar Assembly election campaign, several leaders of the National Democratic Alliance (NDA) held election rallies today. Janata Dal (United) national president and Chief Minister Nitish Kumar addressed public meetings in Kateya, Raghunathpur, and Barharia in Gopalganj and Siwan districts.

Addressing the rally in Kateya, Gopalganj, the JD(U) Chief said that if

the NDA returns to power, the dream of making Bihar a developed state will be fulfilled. BJP state president Dr. Dilip Jaiswal also addressed the gathering.

Meanwhile, BJP senior leader and Deputy Chief Minister Samrat Choudhary, while addressing a rally in Gayaji, said that the formation of a double-engine government of the NDA at both the Centre and the State would pave the way for further development of Bihar.

Chirag Paswan, the president of Lok Janshakti Party (Ram Vilas) and Union Minister, addressed a public meeting in Khagaria.

On the other hand, Congress Bihar in-charge Krishna Allavaru said that BJP leaders should explain what they have done for the people. He added that the Grand Alliance would reach out to the public with unity on the state's issues and problems.

After meeting RJD chief Lalu Prasad in Patna, Mr. Allavaru said that discussions were held on how the Grand Alliance should proceed with its election campaign and other programs as part of its future strategy.

Congress poll observer and former Rajasthan Chief Minister Ashok Gehlot said that the NDA is completely united. He added that tomorrow, all alliance partners will present their views on campaigning, joint strategy and various issues with full solidarity.

**DHARMENDRA/PATNA/MAIL/1734**

**SANJIO EP-I 22.10.2025**

**CIL, IIT MADRAS - MoU**

Coal India Limited (CIL) today signed a Memorandum of Understanding (MoU) with the Indian Institute of Technology Madras (IIT Madras) to establish the Centre for Sustainable Energy. The MoU was signed by CIL Director, Achyut Ghatak and Director of IIT Madras, V. Kamakoti, in the presence of senior officials from both organizations.

In a statement, the Ministry of Coal said that the Centre will focus on cutting-edge Research and Development in sustainable energy, with goals to develop low-carbon technologies, repurpose coal mines, and create innovative solutions to support India's clean energy transition. It added that CIL's funding will drive these initiatives as part of its strategy to diversify into clean energy solutions.

CIL Chairman P M Prasad said the partnership reflects Coal India's transformation from being a traditional energy provider to a key player in India's clean energy future. He stressed the importance of generating indigenous solutions to ensure energy security and support decarbonization.

Director IIT Madras, V. Kamakoti also highlighted the significance of industry-academia collaborations in India’s low-carbon transition.

The Ministry further underlined that the Centre will also focus on developing human capital through Ph.D., postdoctoral, and internship programs to empower the next generation of researchers in green energy.

**<><>ROHAN/VISHNU/1733**

**BHUPENDRA :: MADHVI    DP-I    22.10.25**

**PRESIDENT SABARIMALA DARSAN**

President Droupadi Murmu offered prayers at the hill shrine of Sabarimala in Kerala today. The President, who is on a four day visit to Kerala reached Pathanamthitta from Thiruvananthapuram and proceeded to Pampa, the base station of the hill shrine by road. Earlier in the morning, Kerala Devaswom Minister V N Vasavan and other senior officials welcomed the President. More from our Thiruvananthapuram correspondent:

**(VC- Smithy M Palluruthy)**

President Droupadi Murmu reached Pampa Ganapati Temple today and completed the traditional rituals, including the tying of the Irumudi before proceeding to Sabari Mala Temple. The President proceeded Sabarimala temple in a special vehicle for the historic visit. The President had darsan at Sabari Mala Sannidhanam before the concluding of Noon Poojas.

**<><><> SMITHY M PALLURUTHY/ THIRUVANANTHAPURAM/ MAIL/ 1318 HRS**

**SANJIO    EP-I    22.10.2025**

**GOYAL- VISIT TO GERMANY**

Minister of Commerce and Industry Piyush Goyal will be on an official visit to Germany from tomorrow to strengthen economic and trade partnership. The visit will mark a key milestone in enhancing India's engagement with Germany as the year 2025 marks the 25th anniversary of the India-Germany Strategic Partnership. During the visit the Minister will hold high level bilateral meetings with German Economic Affairs and Energy Minister Katherina Reiche. The Ministry of Commerce and Industry said that the discussions during the meeting will focus on strengthening the dynamic Indo-German economic partnership and exploring new avenues for enhanced trade and investment cooperation. Mr Goyal will also participate in the third edition of Berlin Global Dialogue as a speaker. The Ministry added

that during the visit, a series of one-on-one meetings with CEOs of leading German companies will be held. Further,Mr Goyal will also chair a roundtable with CEOs and leaders of German Mittelstand companies. The Minister is also scheduled to hold a bilateral meeting with Deputy Prime Minister of Luxembourg Xavier Bettel to discuss the strengthening of bilateral trade relations.

**<<<>>> SHIVANG/PRIYA/ 1715**

**BS DP-I 22.10.25**

**NEERAJ PROMOTION**

Two time Olympic medallist javelin thrower Neeraj Chopra has been conferred the honorary rank of Lieutenant Colonel in the Indian Army. The pipping ceremony was held in New Delhi today in the presence of Defence Minister Rajnath Singh and Army Chief General Upendra Dwivedi. They officially promoted Chopra by placing his new rank insignia on his uniform.

Neeraj Chopra joined the Indian Army as a junior commissioned officer in the rank of Naib Subedar in August 2016. He was awarded the Arjuna Award two years later and then received the Khel Ratna award for his performances in the field of sports in 2021. Neeraj was also promoted to the rank of Subedar in 2021. After his historic gold medal in Tokyo 2020, the 27-year-old Indian athlete was awarded the Param Vishisht Seva Medal, the highest peacetime medal of the Indian Army in 2022. He was promoted to the rank of Subedar Major in 2022 and also became a recipient of the Padma Shri, the fourth-highest civilian award in the country, in the same year.

**<><>ANUPAM/1309**

**BS EP-I 22-10-2025**

**MIB-SPECIAL CAMPAIGN ACHIEVEMENTS**

Ministry of Information and Broadcasting has conducted 493 outdoor campaigns and cleaned 973 spots and 104 vehicles under the special campaign 5.0. The Ministry informed that during the campaign, 1.43 lakh Kilogram of scraps have been disposed of which resulted in generation of revenue of more than 34 lakh rupees and freed about 8007 sq ft of space. A total of 301 Public grievances have also been disposed of as part of the campaign.

**<><> PRIYA/1439 HRS**

**IMD**

The India Meteorological Department (IMD) has said the low-pressure area over the Bay of Bengal is likely to intensify into a depression. An alert for heavy rain has been issued for Tamil Nadu, Puducherry and North Andhra Pradesh. In Tamil Nadu, schools have been closed in Chennai, Chengalpattu, and Kanchipuram due to the heavy rainfall. We spoke to Senior Scientist at IMD, RK Jenamani for the latest update.

**[S/B-JENAMANI- IMD-18 SECS]**

**SANJIO::SUSHMAA EP-I 22.10.2025**

**PUDUCHERRY RAIN FLOODS**

Heavy northeast monsoon rains that lashed Puducherry over the past two days have caused waterlogging in several low-lying areas, disrupting normal life. Residents in parts of the city and adjoining rural areas were affected as rainwater entered houses and flooded roads, making traffic movement difficult. Chief Minister N. Rangasamy visited several rain-affected areas, including Indira Gandhi Signal, Rainbow Nagar, Krishnanagar, Thengaithittu, and Urulaiyanpet constituencies, to assess the situation. He directed officials of the Public Works Department and Commune Panchayats to pump out stagnant water and ensure proper drainage.

Giving some respite to residents, rainfall activity eased during the day today. Schools and colleges remained closed, as the government had declared a holiday as a precautionary measure. **<<<>>>**

**BIBIN S NATH/PUDUCHERRY/MAIL/1712**